www.andhrajyothy.com


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

మంచిర్యాల

20

బుధవారం ▪ 9-8-2017



దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడుస్తున్నా చెట్టు, పుట్ట, గుట్టనే నమ్ముకొని బతుకుతున్న ఆదివాసుల జీవితాల్లో మార్పురావడం లేదు. జల్, జంగల్, జమీన్ కోసం పోరాడిన కుమరంభీం వారుసులు, నేటికీ కనీస హక్కులకు నోచుకోవడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్టీల అభివృద్ధి, సంక్షేమం పేరిట ఏటా కోట్లాది నిధులు విడుదల చేస్తున్నా అడవిబిడ్డల దరి చేరడం లేదు. సరైన విద్య, వైద్యం, మౌలిక వసతులు అందుబాటులోకి రావడం లేదు. ఫలితంగా దుర్భర దారిద్ర్యం, కరువు కాటకాలు, రోగాలతో గిరి'జనం' అల్లాడుతున్నది. మనుగడ కోసం పోరాటంలో అలసి, అవసిపోతున్నది.

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల/ జన్నారం



రవాణా సౌకర్యం లేక రోగిని చేతులపై మోసుకెళ్తున్న గిరిజనులు

'ఆది' నుంచీ అదే వేదన!

- కనీస హక్కులకు నోచుకోని అడవిబిడ్డలు
- విద్య, వైద్యం మౌలిక వసతులకు దూరం
- మనుగడ కోసం తప్పని పోరాటం
- నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



నల్లనేలకు ఎన్ని'కళ'!

- సెప్టెంబర్‌లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు
- తేదీ ప్రకటన కోసం ఈ నెల 14న భేటీ
- 17 కార్మిక సంఘాలకు డీఎల్‌సీ లేఖలు

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

8

భుక్తి కోసమే కానుకూరు భూపోరాటం



జైపూర్ బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ కోదండరాం

- ప్రభుత్వ భూములు వెలికితీసి గ్రామస్థులకు అప్పగించాలి
- బొగ్గును తవ్వాలిగానీ బొందలగడ్డలు చేయవద్దు
- పరిశ్రమలతోపాటు స్థానికులకు ఉద్యోగాలు రావాలి
- జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం

◆ జైపూర్

9

అధికారుల పర్యవేక్షణ లోపానికి

కాంట్రాక్టర్ ధనదాహంతోడై రూ.6.27 కోట్లతో చేపట్టిన పారుపల్లి- ఆల్గామ రోడ్డు పనుల్లో నాణ్యత కరువైంది. పూర్తయి నెల తిరక్కముందే అంతా 'తారు'మారవుతున్నది. చిన్నవర్షానికే ఎక్కడికక్కడ కంకర తేలుతున్నది. స్వయంగా ఎమ్మెల్యే మందలించినా అధికారుల్లో చలనం కరువైంది. నేటికీ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తున్నది.

◆ కోటపల్లి

9

నెలకే 'తారు'మారు!

- పారుపల్లి- ఆల్గామ రోడ్డు దుస్థితి
- రూ.6.27 కోట్ల పనుల్లో నాణ్యత కరువు
- గుత్తేదారుకు అధికారుల వత్తాసు
- చిన్నవర్షానికే తేలుతున్న కంకర
- ఎమ్మెల్యే మందలించినా కానరాని స్పందన



పారుపల్లి -ఆల్గామ మధ్య తారు లేచి తేలిన కంకర

ఇంటర్వ్యూ INTERVIEW

ఉపాధి కూలీలకు చేతినిండా పని..

బీ. వెంకటి, మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి



మందమర్రి : గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో కూలీలకు చేతినిండా పని కల్పిస్తున్నామని మంచిర్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బీ వెంకటి స్పష్టం చేశారు. ప్రస్తుతం హరితహారం కింద మొక్కలు నాటిస్తున్నామన్న ఆయన, ప్రభుత్వ ఆదేశాలమేరకు కూలీల ఆధార్ కార్డులను బ్యాంకు ఖాతాలతో అనుసంధానిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఉపాధిహామీ పనులు ఎలా జరుగుతున్నాయి?

అధికారి : జిల్లాలో ఉపాధిహామీ పనులు కొంత వెనుకబడ్డాయి. వర్షాకాలం కావడంతో చాలా మంది కూలీలు వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. కూలి ఎక్కువగా ఉండడంతో అటువైపే మొగ్గుచూపుతున్నారు. ప్రభుత్వం తరుపున ఉపాధి హామీ కూలీలకు చేతినిండా పని కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ప్రస్తుతం హరితహారం కార్యక్రమం కింద మొక్కలు నాటిస్తున్నాం. 10 వేల నుంచి 15 వేల మంది కూలీలు ఈ పనులు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి : ఉపాధి కూలీల ఖాతాలతో ఆధార్ అనుసంధానం ఎక్కడి దాకా వచ్చింది?

అధికారి : పెద్ద సంఖ్యలో కూలీలకు ఆధార్, బ్యాంక్ ఖాతాలు లేవు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కూలీలందరితో బ్యాంకు ఖాతాలు తెరిపిస్తున్నాం. వాటిని ఆధార్ కార్డులతో అనుసంధానిస్తున్నాం. కూలీలకు వేతనాల చెల్లింపుల్లో జాప్యం లేకుండా, వారి డబ్బులు ఎవరు కాజేయకుండా ఈ ప్రక్రియ దోహదపడుతుంది. మొత్తం మీద నగదు రహిత లావాదేవీల దిశగా వెళ్తున్నాం. పారదర్శకత పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఉపాధిహామీ కూలీలు ఎంతమంది ఉన్నారు?

అధికారి : జిల్లాలో 2,50,000 జాబ్‌కార్డు కలిగి ఉన్న కూలీలున్నారు. ఒక్కో కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు పని చేస్తుంటారు. మంది ఉన్నారు. ఏప్రిల్ 1 నుంచి ఇప్పటి వరకు పనికి వచ్చిన కుటుంబాలు 66 వేలు మాత్రమే. లక్షకు పైగా కూలీలు, గత సంవత్సరం పని చేయగా వారికి 41.5 కోట్లు చెల్లించాం. ఈ సంవత్సరం ఇప్పటికే 46 వేల కోట్లు చెల్లించాం.

ఆంధ్రజ్యోతి : ఉపాధిహామీ కింద ప్రధానంగా ఏ పనులు చేపడుతున్నారు?

అధికారి : ఉపాధిహామీ కింద ఊట కుంటలు, ఫాంపాండ్స్, చేపల చెరువుల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తున్నాం, బావులు తవ్వుకోవచ్చు. కాలువ పూడిక తీత, హరితహారం కింద మొక్కలు నాటడం, వాటి నిర్వహణ, హార్టీకల్చర్, నర్సరీల ఏర్పాటు, సీసీ రోడ్ల పనులు, మధ్యాహ్న భోజన షెడ్ల నిర్మాణం చేపడుతున్నాం. 40 వైకుంఠదామాలు నిర్మిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఈ సంవత్సరం పురోగతి ఎలా ఉంది?

అధికారి : 2016-17 ఆర్థిక సంవత్సరం రూ.46 కోట్లు వచ్చాయి. 66 లక్షల పని దినాలకు గాను 32 లక్షల పని దినాలు పూర్తి చేశాం. ఉపాధిహామీ పనులతో మందమర్రిలో మామిడిగట్టు, జెండవెంకటాపూర్, ఆవడంలాంటి ప్రాంతాల్లో మామిడి తోటలు అభివృద్ధి చేశాం. ఈ పథకాన్ని జిల్లాలో సంపూర్ణంగా అమలు చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుతాం.

● సింగరేణిలో రెగ్యులరైజేషన్ కోసం 26 వేల మంది ఎదురుచూపులు

● కనీస వేతనాలు లేక కార్మిక కుటుంబాల ఇక్కట్లు

కష్టాల కడలిలో.. కాంట్రాక్టు కార్మికులు



శ్రీరాంపూర్ : సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు కష్టాల కడలిలో ఈదుతున్నారు. ఉద్యోగాలను రెగ్యూలరైజ్ చేస్తామన్న హామీ హామీగానే మిగిలిపోవడంతో భారంగా బతుకులీడుస్తున్నారు. తమ ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలంటూ 20 ఏళ్లుగా చేస్తున్న పోరాటాలు నేటికీ ఫలించలేదు. ఫలితంగా కార్మికులు కనీస వేతనాలు సహా ఎలాంటి సంక్షేమానికి నోచుకోవడం లేదు.

సింగరేణిలో 26 వేల మంది..

దేశంలోని వివిధ బొగ్గు పరిశ్రమల్లో 1.5లక్షల మంది, సింగరేణిలో 26వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు కొనసాగుతున్నారు. సింగరేణికాలరీస్‌లో సివిల్, సివిక్, సులభ్, అన్వేషణ, సెక్యూరిటీ, ఓపెన్‌కాస్టు ఓబీ, వర్క్‌షాప్, ఏరియా స్టోర్స్, బెల్ట్ క్లీనింగ్, పర్చేస్, గెస్ట్‌హౌజ్, గార్డెన్లు, క్యాంటిన్లు, కోల్ ట్రాన్స్‌పోర్టు, హౌజ్‌కీపింగ్, రోడ్స్ క్లీనింగ్‌తో పాటు పలు విభాగాల్లో కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి కనీస వేతనాలు అమలు చేయాలంటూ ఎన్నో ఏళ్లుగా పోరాటాలు కొనసాగుతున్నాయి. బోనస్, వైద్యసౌకర్యం, బ్యాంకు వేతనాలు, రక్షణ పరికరాలు, దుస్తులు, బూట్లు అందజేయాలని కార్మికశాఖ అధికారులు ఆదేశిస్తున్నప్పటికీ సింగరేణిలోని కాంట్రాక్టర్లు, యాజమాన్యం అమలు చేయడం లేదని కార్మికులు వాపోతున్నారు.

మాట ఇచ్చి మరచిపోయి..

తెలంగాణ ఉద్యమ కాలంలోనూ, అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో ఉన్న కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ఇచ్చి, మరచిపోయారు. దీంతో తాము చాలీచాలని జీతాలతో పిల్లలను పోషించుకోలేక, మంచి చదువులు చదివించలేక సతమతమవుతున్నామని కాంట్రాక్ట్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2012లో తొమ్మిదో వేజ్‌బోర్డు ఒప్పందం సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు నెలకు రూ.16వేల నుంచి హైపవర్ కమిటీ వేతనాలు ప్రారంభించాలని సర్క్యూలర్ విడుదల చేసినప్పటికీ సింగరేణిలో అమలు చేయడం లేదు.. 2013జనవరి నుంచి హెచ్‌పీసీ వేతనాలు అమలు కావాల్సి ఉన్నా పట్టించుకోవ డం లేదు. కనీసం 2017 జనవరిలో అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.359, సెమిస్కిల్డ్ కార్మికులకు రూ.420, స్కిల్డ్ కార్మికులకు రూ.506 చొప్పున దినసరి వేతనం అమలు చేయాలని కార్మిక శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ సింగరేణి యాజమాన్యం పట్టించుకున్న పాపాన పోలేదు.


కాంట్రాక్టు కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న కనీస వేతనాల అమలు సలహా మండలి చైర్మన్ గోవర్ధన్ (ఫైల్)

కనీస వేతనాల అమలు సలహా మండలి చైర్మన్ పర్యటించినా..

కనీస వేతనాల అమలు సలహా మండలి చైర్మన్ ఆవుల గోవర్దన్ సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలను సందర్శించారు. గత నెలలో వారం పాటు వర్క్‌షాప్, స్టోర్, సివిల్ డిపార్టుమెంట్, సెక్యూరిటీ, సానిటేషన్ తదితర విభాగాలను స్వయంగా సందర్శించి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిశీలించారు. కనీస వేతనాల అమలుకు కాంట్రాక్టర్లు, యాజమాన్యాలు సరైన చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి డైరెక్టర్లు, సీఎండీతో స్వయంగా సమావేశమై కాంట్రాక్టు కార్మికులకు కోలిండియా సర్క్యూలర్‌ను అమలు చేయాలని కోరారు. పార్లమెంట్‌లో కాంట్రాక్టు కార్మికుల స్థితిగతులపై తెలంగాణ ఎంపీలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. అయినప్పటికీ కనీస వేతనాలు, హెచ్‌పీసీ వేతనాల అమలుపై యాజమాన్యాలు స్పందించడం లేదని కాంట్రాక్టు కార్మికులు వాపోతున్నారు.

కొన్ని రాష్ట్రాల్లో కనీస వేతనాలు

- బ్రహ్మానందం, ఎస్‌సీసీడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



కనీస వేతనాలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలంటూ హర్యానా, బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో చేసిన ఆందోళనలు ఫలించాయి. కానీ సింగరేణిలో మాత్రం అమలుకావడం లేదు. బొగ్గు పరిశ్రమల్లోని కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాల అమలు కోసం ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, ఢిల్లీలో ఆందోళనలు చేశాం. దీంతో హెచ్‌పీసీ వేతనాలకు ఉత్తర్వులు జారీ అయినప్పటికీ పట్టించుకోవడం లేదు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- మేకల సదయ్య, సివిక్ కార్మికుడు



సింగరేణి సివిక్ విభాగంలో పనిచేస్తున్నాం. ఇక్కడ సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదు. శాశ్వత ఉద్యోగులు పని చేసే స్థానంలో నియమించినప్పటికీ కనీస వేతనాలు, చట్టబద్ధమైన హక్కులు కల్పించకపోవడంతో కుటుంబాలను పోషించుకోలేకపోతున్నాం. పిల్లలను చదివించడం భారంగా మారింది. ఏనాటికైనా జీతాలు పెరుగుతాయనే ఆశతోనే పని చేస్తున్నాం.

పర్మనెంట్ చేస్తేనే బతుకుతాం

- హేమ, సివిక్ కార్మికురాలు



ఎన్నో ఏళ్లుగా చాలీచాలని జీతాలతో అరిగోస పడుతున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేస్తే మేమూ, మా కుటుంబాలు బతుకుతాం. లేదంటే రోడ్డున పడుతాం. సింగరేణిలో మహిళలకు సరైన అవకాశాలు కల్పించడం లేదు.

అధికారులను బాధ్యులను చేస్తేనే..

- మేకల దాసు, కాంట్రాక్టు వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు



సింగరేణిలో అధికారులను బాధ్యులను చేస్తేనే కనీస వేతనాల చట్టం అమలవుతుంది. కోలిండియా ఆదేశాలు, కేంద్ర ప్రభుత్వ సర్క్యూలర్లు ఉన్నప్పటికీ అమలు చేయడం లేదు. జేబీసీసీఐ సమావేశాల్లోనూ జాతీయ సంఘాలు, బొగ్గు మంత్రిత్వశాఖ అధికారుల సమక్షంలో హెచ్‌పీసీ వేతనాలు అమలు చేస్తామని అంగీకరించిన సింగరేణి యాజమాన్యం ఆ తర్వాత పట్టించుకోకపోవడం అన్యాయం. ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్టు కార్మికులు శ్రమదోపిడీకి గురవుతూ ఆర్థికంగా చితికిపోతున్నారు. వారిని పర్మినెంట్ చేస్తే తప్ప సమస్యకు పరిష్కారం లేదు.

ఆధ్యాత్మికం

నమస్కారంలోనే సంస్కారం

దండేపల్లి: నమస్కారం చేయడమనేది భారతీయ సంస్కృతిలో ఓ భాగం. అది సంస్కారానికి నాంది లాంటిది. నమస్కారంలో ఎన్నో రకాలున్నాయి. కళ్లతో, తలవంచి, చేతులు జోడించి, నడుమువంచి, మోకాళ్లపై నిలబడి, సాష్టాంగపడి నమస్కారిస్తుంటారు. మనకంటే పెద్దలను చూడగానే వెంటనే నమస్కారమండీ అనడం బాల్యం నుంచే నేర్చుకోవాల్సిన అవసరముంది. భగద్గీత ప్రకారం అందరి హృదయాల్లో భగవంతుడున్నాడు. అందుకే చేతులు హృదయానికి జోడించి, తాకించి నమస్కారం చేస్తాం. ఎదుటి మనిషిలో భగవంతుని చూస్తున్నామన్న సంస్కారానికి గుర్తే నమస్కారం. దేవునికి ఆచార్యులకు, సన్యాసులకు సాష్టాంగ నమస్కారం చేస్తారు. వాద ప్రతివాదాలు కానీ మరే విషయాలైనా నమస్కారంతో ప్రారంభిస్తే శత్రుభావన ప్రవేశించదు.

● నమస్కారం విలువ ఎంతో గొప్పది..

- సంతోష్‌కుమార్‌శర్మ పురోతులు ద్వారక



నమస్కారానికి ఎంతో విలువ ఉన్నది. కృత యుగం నుంచి దీనికి ప్రాదాన్యముంది. ఎదుటి వారిని ప్రసన్నం చేసుకోవాలన్నా, మనలో అహంకారం పోవాలన్నా నమస్కారమే సాధనం. పెద్దవారికి రెండు చేతు లు జోడించి నమస్కరించడం, చిన్నవారిని రెం డు చేతులతో ఆశీర్వదించడం అలవాటు చేసు కోవాలి.

Employee Voice

ఉద్యోగి వాయిస్

ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్లకు..

ఉద్యోగ భద్రత కల్పించాలి

- కాంపెల్లి శంకర్, తెలంగాణ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి



బెల్లంపల్లి టౌన్: రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. రాష్ట్రంలోని పాలిటెక్నిక్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో అనేక సంవత్సరాలుగా 4,500 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు పని చేస్తున్నారు. వారికి నేటికి ఉద్యోగ భద్రత లేదు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం పనిచేస్తున్న వారికి డీఏ, హెచ్‌ఆర్‌ఏ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చెల్లించాలి. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలి. ఈసమస్యను ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఉన్నత విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లాం. అయినా స్పందించడంలేదు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం లెక్చరర్లంతా పోరాటానికి సిద్ధం కావాలి.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత



మద్యం బాటిళ్లను పరిశీలిస్తున్న ఎస్సై లక్ష్మణ్

కన్నెపల్లి: మండలంలోని రెబ్బెన గ్రామంలో ఎక్స్ రోడ్డు వద్ద అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని మంగళవారం సాయంత్రం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై లక్ష్మణ్ తెలిపిన ప్రకారం... నెన్నెల నుంచి కృష్ణపెల్లికి ప్యాసింజర్ ఆటో (ఏపీ 01వై 8673)లో మద్యం తరలిస్తున్నారనే సమాచారం రావడంతో ఎక్స్ రోడ్డు వద్ద మకాం వేసి పట్టుకున్నారు. పట్టుబడిన వాటిలో ఓసీ క్వార్టర్‌లు 140, ఓసీ ఆఫ్ బాటిల్‌లు 24, చీప్ లిక్కర్లు 48, నాకౌట్ బీర్లు 48 ఉండగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మద్యం తరలిస్తున్న సతీష్, డ్రైవర్ రాజేష్‌లను పోలీసులుఅదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మద్యం పట్టుకున్నవారిలో ఎస్సైతో పాటు సిబ్బంది కిషన్, సమ్మయ్యలు ఉన్నారు.

వారసంతలో పిచ్చి కుక్క స్వైర విహారం

జన్నారం: మండల కేంద్రంలో మంగళవారం వారసంతలో ఒక్కసారిగా పిచ్చికుక్క స్వైర విహారం చేస్తూ కూరగాయలు కొనుగోలు చేసే మహిళలపై విరుచుకుపడింది. 9 మందిపై దాడి చేసి గాయపర్చింది. కవ్వాల గ్రామానికి చెందిన ఉప్పునీటి మల్లమ్మ, కొత్తూరిపల్లి గ్రామానికి చెందిన నాగరాజు అనే బాలుడిపై దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. స్దానికులు క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి



కుక్కల దాడిలో గాయపడిన గొర్రెలు

జన్నారం: మండలంలోని పొన్కల్ గ్రామ పంచాయతీ పరిధిలో గల లింగయ్యపల్లి గ్రామం గొట్ల మల్లయ్యకు చెందిన గొర్రెల మందపై కుక్కలు దాడి చేసి రెండు గొర్రెలను హతమార్చాయి. కుక్కల దాడిలో పలు గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. వాటిని స్దానిక ప్రభుత్వ వెటర్నరీ అధికారి పంచనామా నిర్వహించినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించాలని వారు కోరారు.

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి..



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ జాన్ వెస్లీ



సమావేశంలో పాల్గొన్న జిల్లాలోని సీఐలు, ఎస్సైలు

మంచిర్యాల టౌన్: పోలీస్ స్టేషన్లలో నమోదైన పాత కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంచిర్యాల డీసీపీ జాన్ వెస్లీ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో మంగళవారం జిల్లాలోని ఏసీపీలు, సీఐలు, ఎస్సైలతో నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. ఫిర్యాదుదారులకు సంబంధించిన విషయంలో నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేర రహిత జిల్లాగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వార్డుల్లో, గ్రామాల్లో జనమైత్రి పోలీసు అధికారుల పనితీరు మరింతగా మెరుగు పడాల్సిన అవసరం ఉందని, కేసులు పోలీస్ స్టేషన్ వరకు రాకుండా అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదైన రికార్డులను జాగ్రత్తగా భద్రపర్చాలని పేర్కొన్నారు. పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకాన్ని పెంపొందించే విధంగా వ్యవహరించాలని సూచించారు. జనమైత్రిలో భాగంగా ప్రజలకు చేరువ కావాలని డీసీపీ అన్నారు. అనంతరం ప్రతి పోలీస్ స్టేషన్‌లోని కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల విషయంలో సంబంధిత ఎస్సైలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ కేసుల పరిశోధనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

ఈ సమావేశంలో స్థానిక ఏసీపీ చెన్నయ్య, జిల్లాలోని సీఐలు సుధాకర్, నారాయణ్‌నాయక్, ఎస్సైలు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ వల్ల రోడ్డునపడతాం

కేంద్ర మంత్రి దత్తాత్రేయకు వ్యాపారుల వినతి



కేంద్ర మంత్రి దత్తాత్రేయకు విన్నవిస్తున్న వ్యాపారులు

మందమర్రి: మందమర్రి పట్టణంలో జాతీ య రహదారి విస్తరణలో భాగంగా వ్యాపార సముదాయాలు, నివాస గృహాలు కోల్పోతున్నామని, విస్తరణ పనులను నిలిపివేయాలని కోరుతూ బైపాస్‌రోడ్ సాధన కమిటి నాయకులు మంచిర్యాల బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయను హైదరాబాద్‌లో కలిశారు. ఈ మేరకు వారు మంగళవారం ఇక్కడ విలేకరులకు పంపిన ఒక ప్రకటనలో మంత్రికి రోడ్డు వెడల్పు వల్ల జరుగుతున్న నష్టాలను, సాదక బాధలను వివరించామన్నారు. పట్టణంలో రహదారి వెడల్పు వల్ల దుకాణ సముదాయాలు, గృహాలు పూర్తిగా నేలమట్టం కానున్నాయని మంత్రికి మొరపెట్టుకున్నారు. గతంలో రోడ్డు విస్తరణ వల్ల పెద్ద మొత్తంలో నష్టపోయామని తెలిపారు. రోడ్డుకు రెండు వైపులా 75 ఫీట్లు జాతీయ రహదారి పనులు చేపడితే తమ బతుకులు రోడ్డున పడతాయన్నారు. దీనిపై పునరాలోచన చేయాలని మంత్రిని మొరపెట్టుకున్నట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో దోమల పోచయ్య, ముఖేష్ ఉపాధ్యాయ, డాక్టర్ జనార్దన్, రాజమౌళి, లక్ష్మణ్ రావు, జైన శ్రీదర్, నగేష్, చంద్రకాంత్, ఎం రమేష్ తదితరులు ఉన్నారు.

రెవెన్యూ భూ రికార్డుల బుక్‌లెట్ ఆవిష్కరణ



బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్

మంచిర్యాల టౌన్ : తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ భూ రికార్డుల బుక్‌లెట్‌ను మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ఆవిష్కరించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ భూముల రక్షణ కోసం ప్రణాళికలు రూపొందించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక బుక్‌లెట్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పాలనాధికారి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

మోటారు సైకిల్ ఢీకొని ఒకరికి గాయాలు



గాయపడ్డ రంజిత్

కౌటాల: మండలంలోని వీర్దండి- గుండాయిపేట గ్రామాల మధ్య మంగళవారం మోటారు సైకిల్ ఢీకొని లేగదూడ మృతి చెందగా ద్విచక్ర వాహనదారుడు రంజిత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రంజిత్ తమ బంధువులను కలిసేందుకు తుమ్మిడిహెట్టికి వెళ్తూ అటుగా వస్తున్న కొండగుర్లె ఆనంద్‌కు చెందిన లేగదూడ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. రంజిత్‌కు తీవ్ర గాయాలు కాగా కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు.

కొనసాగుతున్న ట్రిపుల్‌ఐటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన



యూనివర్సిటీ గేటు ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

బాసర: బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్‌ఐటీలో కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన మంగళవారంతో 27వ రోజుకు చేరుకుంది. తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలంటూ గత కొన్ని రోజుల నుండి నిరసన చేపడుతున్నారు. ప్రతిరోజు భోజన విరామ సమయంలో ఆందోళన కార్యక్రమం చేపడుతున్నారు. మంగళవారం కూడా యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే విధులను బహిష్కరించి సమ్మెకు దిగుతామని కాంట్రాక్ట్ అధ్యాపకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నేతలు శ్రీశైలం విజయ్, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే అమృతం

జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు

లింగాపూర్: తల్లిపాలే అమృతమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తల్లిపాలే బిడ్డకు ఎంతో మేలన్నారు. పుట్టిన బిడ్డకు గంట లోపు తల్లిపాలు తాగించడం వల్ల పిల్లలకు రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. సీడీపీఓ ప్రభావతి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంగా భావించాలన్నారు. గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలని, రక్తహీనతకు గురికాకుండా ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్, సూపర్‌వైజర్ లైల, పెంటమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయ, నర్మద, శీల, కళాబాయి, సంధ్యారాణి, వనిత, అనిత, దనమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి మంచిర్యాల
4
మంచిర్యాల । బుధవారం 9 ఆగస్టు 2017
మంచిర్యాల । దండేపల్లి । లక్షెట్టిపేట । నస్పూర్ । హాజీపూర్ । జన్నారం

నేటి నుంచి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

మంచిర్యాల టౌన్: ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంచిర్యాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి న్యాయవాదులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల బార్ అసోసియేషన్ క్రీడల కార్యదర్శి శరత్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల బార్ అసోసియేషన్ సభ్యులు తమ పేర్లను చెస్ ఇన్‌చార్జి రంగు మల్లేష్, షటిల్ బ్యాడ్మింటన్ ఇన్‌చార్జి ఆకుల రవీందర్, క్యారమ్స్ ఎల్ శరత్‌బాబు, క్రికెట్ ఇన్‌చార్జి సురేందర్, మహిళా సభ్యులు కె సత్యశ్రీలతవద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

‘నేటి ర్యాలీని విజయవంతం చేయండి’

దండేపల్లి: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం దండేపల్లి, మంచిర్యాలలో నిర్వహించే ర్యాలీ, జెండా కార్యక్రమానికి ఆదివాసీ గిరిజనులు హాజరై విజయవంతం చేయాలని గోండ్వాన పంచాయతీ రాయి సెంటర్ జిల్లా అధ్యక్షుడు పెంద్రం రాముపటేల్, మండల అధ్యక్షుడు పెంద్రం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం దండేపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశం వారు మాట్లాడుతూ ఆటవీ హక్కుల చట్టం ప్రకారం ఆదివాసీలు సాగు చేస్తున్న భూములన్నింటికి పట్టాలు ఇవ్వాలని, రాజ్యాంగం కల్పించిన ఆదివాసి చట్టాలను ప్రభుత్వం పకడ్బందీగా ఆమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజ్‌గోండ్ సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు సిడాం దాముపటేల్, పర్ధాన్ సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు ఆడాయి కాంతరావు, నాయక్‌పోడ్ సేవాసంఘం నాయకుడు తత్ర అర్జున్ ఉన్నారు.

వీఆర్‌వోల సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న వీఆర్‌వోలు

జన్నారం : వీఆర్‌వోల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ మనోహర్‌రావుకు వీఆర్‌వోల సంఘం మండల అధ్యక్షుడు శంకర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌వోలు అధిక ఒత్తిడికి లోనై ఇబ్బందులకు గురవుతున్నారని, అంతే కాకుండా స్టేషనరీ, జీతభత్యాలు, వీఆర్‌వో భవనాలు లేక సొంత ఖర్చులతో కార్యాలయాలను నడిపే పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీఆర్‌వోల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్‌ఓలు ఆనంద్‌రావు, వెంకన్న, ఈశ్వర్, రాజ్‌కుమార్, స్వామిదాస్, లక్ష్మణ్, లావణ్య, వెంకట్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

రేపు జీఎం కార్యాలయం ముట్టడి

● దళిత విజ్ఞాన వేదిక అధ్యక్షుడు వెంకటేశ్

శ్రీరాంపూర్: సింగరేణి ప్రాంతాల్లో ఎన్నో ఏళ్ళుగా నివాసం ఉంటున్న దళితులకు, కార్మికేతరులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం తలపెట్టిన జీఎం కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి దళిత సంఘాలు అధిక సంఖ్యలో తరలిరావాలని దళిత విజ్ఞాన వేదిక అధ్యక్షుడు మాషం వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి ఏరియాలో ఏళ్ళ తరబడి ఉంటూ కూలినాలి చేసుకుంటూ జీవిస్తున్న వారికి ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళనకు దళిత సంఘాలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దళిత విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి మిట్టపల్లి మొగిలి, దరిపెల్లి శ్రీనివాస్, మేరుగు రాజేష్‌లు పాల్గొన్నారు.

‘వర్షాలు కురవాలంటే మొక్కలు నాటాలి’

దండేపల్లి: వర్షాలు సక్రమంగా కురువాలంటే ప్రతి ఒకరు మొక్కలు నాటాల్సిందే మామిడిపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం త్రిమూర్తి అన్నారు. మూడో విడుత హరితహారం కార్యక్రమంలో భాగంగా దండేపల్లి మండలం మామిడిపల్లిలో మంగళవారం పలుచోట్ల మొక్కలను నాటారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మనిషి జీవితంలో పుట్టుక నుంచి మరణించే వరకు వృక్షాలతో ముడిపడి ఉందన్న సత్యాన్ని అందరు గ్రహించాలన్నారు. అందుకే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు వాటర్ ట్యాంకు ఏర్పాటు చేసి ప్రతి రోజు నీరు పోస్తు వాటిని సంరక్షస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బివో సత్యపాల్, పంచాయతీ కార్యదర్శి నయిమోద్దీన్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ మంజుంపల్లి సత్యం, కారోబార్ కస్తూరీ రాజన్న ఈజీఎస్ కూలీలు, గ్రామస్థులు ఉన్నారు.

‘ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి’





దండేపల్లి, మంచిర్యాలలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

దండేపల్లి: ఏబీసీడీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశంలోనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని దండేపల్లి మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ తగారపు సత్తయ్య, ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకుడు శనిగారపు మురళీకృష్ణలు కోరారు. ఏబీసీడీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తు దండేపల్లిలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విజయకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులు సహకరించి వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించేల కృషి చేయాలన్నారు. ఎన్నికల సమయంలో మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మంద రాజయ్య, నాయకులు దుమల్ల కోండన్న, మల్యాల శ్రీనివాస్, బొమ్మెన గంగన్న ఆరేపల్లి సత్తయ్య, దుమల్ల రాజన్న, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల పట్టణంలో..

మంచిర్యాల టౌన్: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వర్గీకరణ లేకపోవడంవల్ల మాదిగ, దాని ఉప కులాలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో తీరని నష్టం వాటిల్లుతోందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మంత్రి మల్లేష్, అధ్యక్షుడు బెజ్జల ఆనంద్, ఉపాధ్యక్షుడు రాజయ్య, నాయకులు కోముల సాంబయ్య, ఉప్పలయ్య, సమ్మయ్య, నరేష్, రాజేంధర్, దేవయ్య, ప్రసాద్, రాజు, ప్రకాష్, చిన్నా, కమలాకర్, కుమార్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

● ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందనకరి మహేశ్



సమావేశంలో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

జన్నారం : పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందనకరి మహేష్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలుపర్చడంలో విఫలమయ్యారని అన్నారు. పెండింగ్‌లో ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీలు, ఎంఈఓ, డీఈఓ పోస్టులు భర్తీ చేయక విద్యా వ్యవస్థను ప్రభుత్వం భ్రష్టుపట్టిస్తోందని అన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య అంటూ కాలం గడుపుతున్నారే తప్ప అమలుపరచడం లేదన్నారు. కనీసం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలంటేనే భయపడే విధంగా ప్రభుత్వం తయారు చేస్తోందని దుయ్యబట్టారు. డీఎస్సీ ప్రక్రియ వేగవంతం చేయాలని, బయోమెట్రిక్‌ను అమలుపర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, రాజు, రాజేష్, రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

హరితహారం పేరుతో భూములు తీసుకోవద్దని వినతి



వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ నాయకులు

మంచిర్యాల టౌన్: నెన్నెల మండల శివారులోగల దళితుల భూములను హరితహారం పేరుతో అటవీశాఖ అధికారులు తీసుకోవడం సమంజసంకాదని జిల్లా అటవీ అధికారికి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి శ్రీనివాస్ విన్నవించారు. ఈ విషయమై మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో ఆయన పార్టీ డివిజన్ కార్యదర్శి ఏ లాల్ కుమార్, రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రత్నం తిరుపతి, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు దేవరాజ్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, ఏఐకేఎన్‌వై నాయకులు బొందయ్య, మొండిలతో కలిసి అటవీశాఖ జిల్లా అధికారి ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితులు 30 సంవత్సరాలుగా భూములను సాగు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాల భూమి అని ఎర చూపి భూములు ఇవ్వకపోగా ఉన్న భూములను లాక్కొంటుందని ఆరోపించారు. ఇప్పటికైనా బేషరతుగా దళితుల భూములను వెంటనే తిరిగి ఇచ్చేయాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా డీఎఫ్ఓకు వినతి పత్రం అందజేసిన వారిలో ఆయా పార్టీల నాయకులు ఇస్తారి, పోశం, లక్ష్మయ్య, రాయలింగు, శంకర్, బానయ్య, తదితరులు ఉన్నారు.

పొలాల అమావాస్యను అధికారికంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న బాలరెడ్డి

మంచిర్యాల టౌన్: నేతకాని కులస్థుల ఆరాధ్య పండుగ పోలాల అమావాస్యను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జాడి బాలరెడ్డి డిమాండ్ చేశా రు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సున్నంబట్టి వాడలో సమితి సమావేశం ఏర్పాటు చేయగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరి మూడు సంవత్సరాలు గడుస్తున్నా నేతకాని కులస్థుల సమస్యలకు పరిష్కారం లభించలేదన్నారు. అలాగే నేతకానీలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రతి సంవత్సరం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. నేతకాని రైతులకు వ్యవసాయానికి ఉపయోగపడే మూడు ఎకరాల భూమిని ఇవ్వాలన్నారు. సమావేశంలో నాయకులు జనగాం కుమార్, నారాయణ, కనుక య్య, అమర్‌నాథ్, దుర్గం రాము, మౌనిక్ కుమార్, సన్ని, తిరుపతి, సారయ్య పాల్గొన్నారు.

శ్రీరాంపూర్‌లో స్వచ్ఛభారత్

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని బస్టాండ్ ఏరియాలో సింగాపూర్ సర్పంచ్ రాజేంద్రపాణి ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛభార త్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద ఉన్న కార్మికుడి విగ్రహం చుట్టూ ఏర్పడిన గుంతలను పూడ్చి వేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరుల ఫోన్ నంబర్లు

చెన్నూర్	9951248673	మందమర్రి	9573068665
జైపూర్	9490325699	రామకృష్ణాపూర్	9959770210
భీమారం	9963569294	మందమర్రి రూరల్	9849675398
కోటపల్లి	9493433788		

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి..

● దీక్షల ముగింపు సందర్భంగా తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి ● వినతిపత్రాలు అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

జైపూర్: ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. వర్గీకరణ డిమాండ్‌తో 14 రోజుల పాటు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టిన ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతీ పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి దశరథం మాట్లాడుతూ దీక్షల ముగింపు సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ముట్టడితో పాటు ధర్నా చేపట్టి ప్రభుత్వానికి వినతీ పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టడంతో పాటు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిప్పకుర్తి లింగన్నమాదిగ, చిప్పకుర్తి శ్రీనివాస్‌మాదిగ, రాసపాక మల్లేశ్‌మాదిగ, చిప్పకుర్తి సతీష్‌మాదిగ, గద్దల చందు మాదిగ, సమర్ల బానయ్యమాదిగ, జనార్ధన్ మాదిగ, అరుణ్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.



మందమర్రిలో సీనియర్ అసిస్టెంట్ అంజమ్మకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మందమర్రి మండలంలో...

మందమర్రి రూరల్: ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ అంజమ్మకు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వాసాల సంపత్, పట్టణ అధ్యక్షుడు జీడి సారంగంలు మాట్లాడుతూ 15 రోజులుగా ఎస్సీ వర్గీకరణ కోసం రిలే నిరాహార దీక్ష చేపట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడంలేదని పేర్కొన్నారు. 23 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డప్పుకొట్టి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నల్లాల చలపతి, ఆవునూరి పోశం, సదయ్య, రవి, ముల్కల్ల లక్ష్మి రాజం పాల్గొన్నారు.

భీమారంలో...

భీమారం: ఎస్సీ వర్గీకరణను తక్షణమే చేపట్టాలని కోరుతూ భీమారం మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక తహసీల్దార్ భూమేశ్వర్‌కు మెమోరాండాన్ని సమర్పించారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వర్గీకరణ కు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజయ్య, రాజ్‌కుమార్, తగరం మొండి, తదితరులు పాల్గొన్నారు.

'సాక్షర భారత్ కేంద్రాలు సక్రమంగా నడపాలి'

కోటపల్లి: సాక్షర భారత్ కేంద్రాలు సక్రమంగా నడపాలని అందుకు అధికారులదే బాధ్యతని ఎంపీపీ మోడెం జయలక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామంలో కేంద్రాలలోని గ్రామసమన్వయ కర్తలు విధులకు హాజరు కావాలని, వయోజనులంతా అక్షరాస్యులు కావాలన్నారు. ఈనెల 20న వయోజనులకు నిర్వహించే సార్వత్రిక పరీక్షను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంఏ అలీం, మండల సమన్వయ కర్త శ్యాంసుందర్ పాల్గొన్నారు.

రేపటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు



ఆలయంలో పనులు నర్వహిస్తున్న కమిటీ సభ్యులు

మందమర్రి రూరల్: పట్టణంలోని స్టేషన్ రోడ్డు రెండవ జోన్‌లోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో రేపటి నుంచి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు జరగనున్నాయి. ఆలయ ప్రాంగణంలో నూతనంగా లక్ష్మి నర్సింగస్వామి అభయాంజనేయస్వామి, నవగ్రాహాలు, నాగదేవత, సరస్వతి, గణపతి శివలింగం విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. ఈ క్రమంలో పదవ తేదీ నుంచి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు భజనలు నిర్వహించనున్నారు. నూతనంగా నిర్మించనున్న ఆలయంలోని విగ్రహాలను లక్ష్మి నర్సింగ స్వామి విగ్రహాన్ని సిరికొండ డింగరాచారీ, భాగ్యలక్ష్మి దంపతులు అందిస్తుండగా పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి విగ్రహాన్ని చంద్రమౌళి, సరోజన దంపతులు, మల్లాచారి, అంజలి దంపతులు అందిస్తుండగా, ఆంజనేయ స్వామి విగ్రహాన్ని భోనాల రాజమౌళి, రాజమణి దంపతులు అందిస్తుండగా శివలింగంను నాగేశ్వర్‌రావు దంపతులు శనీశ్వరుని విగ్రహంను భాస్కర చారి దంపతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, ఆలయ అభివృద్ధికి తమ వంతుగా అధిక సహాయం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

'ఉనికి కోసమే టీడీపీ విమర్శలు'

భీమారం: టీడీపీ నాయకుడు బోడ జనార్ధన్ తన ఉనికి చాటుకోడానికి ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలుపై విమర్శలు చేసినట్లు జైపూర్ జడ్పీటీసీ మెంబర్ రాజ్‌కుమార్ నాయక్ దుయ్యబట్టారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజుకో పార్టీ మార్చే అతను రోజు రోజుకు ప్రజల్లో తమపార్టీకి, నాయకులకు పెరుగుతున్న ఆధరణ చూసి ఓర్వలేకనే ఈ ఆరోపణలు చేస్తున్నారన్నారు. మందమర్రిలో మున్సిపల్ ఎన్నికలు జరిపితే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని ఎమ్మెల్యే భావించగా దానికి సైతం రాజకీయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీతో పాటు నియోజకవర్గ ఇన్‌చారి రాజ్‌కుమార్, అమర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీటీసీ రాజ్‌కుమార్ నాయక్

'ఆడపిల్లలందరిని బడికి పంపాలి'

కోటపల్లి: ఆడపిల్లలందరిని బడికి పంపాలని సర్పంచ్ పుప్పి రెడ్డిరాంరెడ్డి అన్నారు. మంగళవారం షెట్‌పల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఆడపిల్లలను రక్షిద్దాం.. ఆడపిల్లను చదివిద్దాం. అందుకు అందరూ సహకరించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేసి ప్రతి రోజు కేంద్రానికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త కొట్టె రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

హలో...హలో..

చెన్నూర్ మండల అధికారుల ఫోన్ నంబర్లు..

● తహసీల్దార్	9491053547
● ఎంపీడీఓ	9908734963
● పోలీస్ సీఐ	9440795052
● ఎక్సైజ్ సీఐ	9440902722
● ఎంఈఓ	7382621492
● క్లస్టర్ వైద్యాధికారి	9951019641
● ఎడి(సెరికల్చర్)	9491114394
● ఎడి(అగ్రికల్చర్)	8886614534
● ఐసీడిఎస్ సీడీపీఓ	9491051699
● ఐకెపి ఎపిఎం	9177202573
● ఈజీఎస్ ఎపిఓ	8096604088
● వ్యవసాయశాఖ అధికారి	8886612881
● పశువైద్యాధికారి (కత్తరశాల);	8790997648

ఫొటోగ్రఫీ డేను అధికారికంగా నిర్వహించాలి

● విప్ నల్లాల ఓదెలుకు, తహసీల్దార్‌కు ఫొటోగ్రాఫర్ల వినతి

మందమర్రి: ఫొటోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరించాలని, ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరుతూ మంగళవారం ప్రభుత్వ విప్ నల్లాల ఓదె లుకు ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిప్రతం సమర్పించారు. అంతుకుముందు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్, సిబ్బందికి వినతి ప్రతం సమర్పించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్ల జిల్లా నాయకులు వడ్లకొండ కనకయ్యగౌడ్, పట్టణ అధ్యక్షుడు దాసరి రమేశ్‌లు విప్‌నకు సమస్యలను ఏకరువు పెట్టారు. ఈ నెల 19న అంతర్జాతీయ ఫొటోగ్రాఫర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. ఫొటోగ్రాఫర్లకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కూడ కేటాయించాలని తెలిపారు. అదే విధంగా ప్రతి మండలానికి సంబంధించి పట్టణంలో ఫొటోగ్రాఫర్ భవన్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం పెరుగుతున్న సాంకేతికత వల్ల ఫొటోగ్రాఫర్ల వృత్తి దినదినగండంగా మారిందని దీనితో ఫొటోగ్రాఫర్ల జీవనం కష్టంగా మారిందని కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితులు తలెత్తాయన్నారు. ఫొటోగ్రాఫర్లకు నిబంధనలతో సంబంధం లేకుండ స్టూడియోలను ఆధునీకరించేందుకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన విప్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, అర్హత ఉన్న వారికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు వచ్చేలా చూస్తామన్నారు. ఉపాధ్యక్షుడు కామెర గణేష్, ప్రధాన కార్యదర్శి పశుల వెంకటేశ్, బద్రి సతీష్, సత్యనారాయణ, లతాశ్రీ రమేశ్, రవి, అశోక్‌రెడ్డి, ఆడెపు అశోక్, తదితరులు పాల్గొన్నారు.



విప్‌నకు వినతిపత్రం అందజేస్తున్న ఫొటోగ్రాఫర్లు

'ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి'



వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న ఎంపీపీ తదితరులు

కోటపల్లి: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ మోడెం జయలక్ష్మి కోరారు. మంగళవారం కోటపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆదివాసీ సంఘం నాయకులతో కలిసి ఆదివాసీ దినోత్సవ వాల్ పోస్టర్లను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీల ఉన్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్య, వైద్యం, తండాలను పంచాయతీలుగా చేయడం, ఉపాధి కల్పన, తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెడుతుందని ఆ అవకాశాన్ని ఆదివాసీయులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సంబరాలకు ఈ ప్రాంత ఆదివాసులంతా తరలి వెళ్లాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంఏ అలీం, ఆదివాసీ సంఘం నాయకులు శేఖర్, రత్నయ్య, పసుల రాజన్న, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

6

బెల్లంపల్లి

● మంచిర్యాల । బుధవారం 9 ఆగస్టు 2017

బెల్లంపల్లి । తాండూర్ । వేమనపల్లి । కాసిపేట । నెన్నెల । భీమిని । కన్నెపల్లి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

విలేకరుల ఫోన్ నంబర్లు

బెల్లంపల్లి	9985402901	కాసిపేట	9550355123
బెల్లంపల్లి టౌన్	9949253601	కన్నెపల్లి	9951914139
బెల్లంపల్లి రూరల్	8106018543	నెన్నెల	9908152456
తాండూర్	8125895922	వేమనపల్లి	9603485580
భీమిని	9441139527		

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

కన్నెపల్లి: కన్నెపల్లి మండలంలోని నాయికిన్‌పేట్ గ్రామానికి చెందిన రాజేశ్వరి గత నెలలో ప్రమాదవశాత్తు కాళ్లకు గయాలయ్యాయి. చికిత్స కోసం రూ. 60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మంగళవారం బెల్లంపల్లి కార్యాలయంలో బాధితురాలికి అందజేశారు. ఎమ్మెల్యే వెంట కన్నెపల్లి మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు పొడేటి అశోక్, భీమిని టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుప్తలు ఉన్నారు.

నేడు ఎంసీపీఐయూ పార్టీ జిల్లా సమావేశం

బెల్లంపల్లి టౌన్: నేడు బ్లెలంపల్లి పట్టణంలోని ఎంసీపీఐయూ పార్టీ కార్యాలయంలో జిల్లా సమావేశం ఏర్పాటు చేస్తునట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని, పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు అధ్యక్ష కార్యదర్శులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎంసీపీఐయూ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి హాజరువుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు.

'బెల్లంపల్లిలో పీజీ కళాశాల ఏర్పాటు చేయాలి'

బెల్లంపల్లి టౌన్: బెల్లంపల్లిలో విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం పీజీ కళాశాల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణ మర్చెంట్ అసోసియేషన్ ప్రతినిధి శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షుడు రాదేశ్యాం లాహోటి, సెక్రటరి లక్ష్మణ్, మాజీ పద్మశాలి సంఘం రాజములు మంగళవారం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరికి టాక్స్‌ద్వారా వినతి పత్రం పంపారు. బెల్లంపల్లిలో పీజీ కళాశాల లేకపోవడంతో పై చదువుల కోసం పేద విద్యార్థులు కరీంనగర్, వరంగల్, నిర్మల్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లలేక మధ్యలో చదువు ఆపేస్తున్నారని వారు వినతి పత్రంలో తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బెల్లంపల్లిలో పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని వారు కోరారు.

'నేటి ధర్నాను విజయవంతం చేయండి'

తాండూర్: కంట్రిబ్యుటరీ పెన్షన్ స్కీం విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నేడు మండల కేంద్రంలో చేపట్టబోయే ధర్నా, ర్యాలీలను విజయవంతం చేయాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్ కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 1,20,000 మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాల సామాజిక భద్రతను దూరం చేస్తున్న సీపీఎస్ విధానిన్ని రద్దు చేయాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నేడు చేపట్టబోయే ధర్నా, ర్యాలీలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టీఎస్‌యుటీఎఫ్ నాయకులు శివానంద్, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ స్థల పరిశీలన

బెల్లంపల్లి టౌన్: బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల గ్రామ శివారులో గల బెల్లంపల్లి రాష్ట్రీయ రహదారి సమీపంలో నిర్మించ తలపెట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ స్థలాన్ని మంగళవారం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు త్వరితగతిన చేపట్టేలా సంబంధిత అధికారులతో చర్చించనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ స్థలంలో మొదటి విడత బెల్లంపల్లి మండలానికి మంజూరైన డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు సంబంధిత పనులు ఆర్‌అండ్‌బీ శాఖ పర్యవేక్షణలో జరుగుతాయని తెలిపారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలువేరు నర్సింగం, టీఆర్‌ఎస్ నాయకులు రాజలింగు, తదితరులు ఉన్నారు.

ఎస్సై రమేశ్‌గౌడ్‌కు వీడ్కోలు

నెన్నెల: బదిలీపై వెలుతున్న నెన్నెల ఎస్సై రమేశ్‌గౌడ్‌కు సోమవారం రాత్రి ఘనంగా వీడ్కోలు పలికారు. జాగృతి ఆధ్వర్యంలో యువకులు ఎస్సైను సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు బొమ్మెన హరీశ్‌గౌడ్ మాట్లాడారు. పలు కార్యక్రమాలు చేపట్టి ఎస్సై పల్లెజనానికి చేరువయ్యారని పేర్కొన్నారు. పోలీసులంటే ప్రజల్లో ఉన్న భయాన్ని పారదోలడానికి విశేష కృషి చేశారని ప్రశంసించారు. ఈ సందర్భంగా కొత్తగా వచ్చిన ఎస్సై బి. చందర్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజమౌళిగౌడ్, బీసీసెల్ మాజి అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, జాగృతి సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఉద్యమం..

● ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి



ఎమ్మార్పీఎస్ నాయకులను అదుపులోకి తీసుకుంటున్న ఎస్సై రవి

తాండూర్: ఎస్సీ వర్గీకరణ సాధించుకునేంత వరకు ఉద్యమం కొనసాగుతుందని ఎమ్మార్పీఎస్ తాండూర్ మండల ఇన్‌చార్జి కొండ్ర తిరుపతి స్పష్టం చేశారు. ఉద్యమంలో భాగంగా మంగళవారం తాండూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయంలోకి వెళ్లకుండా తహసీల్దార్ రామ చంద్రయ్యను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై కొత్తపల్లి రవి అక్కడికి చేరుకొని ఎమ్మార్పీఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుపతి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు క్రిష్ణ, శంకర్, లక్ష్మణ్, కమలాకర్; గణేష్, రాజమల్లు, అశోక్, లింగయ్య, ప్రమీల, గంగు, సునిత, తదితరులు పాల్గొన్నారు.

నెన్నెలలో...

నెన్నెల: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్‌ను ఏబీసీడీలుగా విభజించాలని డిమాండ్ చేస్తూ నెన్నెల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నాకు దిగారు. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రెండు దశాబ్దాలుగా వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామన్నారు. వర్గీకరణ లేక పోవడంతో మాదిగలతో పాటు ఉప కులాలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో నష్టపోతున్నారని పేర్కొన్నారు. తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి గాలిపెల్లి సత్యనారాయణ, నాయకులు లేతకారి మారయ్య ఇప్ప లచ్చయ్య, వేల్పుల నరసింహాస్వామి, లింగంపల్లి తోగయ్య, వెంకటి, సుందిళ్ల శ్రీను, లింగంపల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కన్నెపల్లిలో...

కన్నెపల్లి: ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంటు సమావేశాల్లో పెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం ఆర్‌ఐ అంజయ్యకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీలకు ఇచ్చిన మాట ప్రకారం ఏబీసీడీలుగా విభజించి మాట నిలబెట్టుకోవాలన్నారు. ప్రస్తుతం పార్లమెంటు జరుగుతున్న వేల ఎస్సీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి దళితులైన మాకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముందుండేలా బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో సత్యం, రాజశేఖర్, గౌరయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వద్దంటూ తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నేతకాని కుల సంఘం నాయకులు

నెన్నెల: ఎస్సీల్లో వర్గీకరణ చేయకూడదంటూ తెలంగాణ నేతకాని ఇన్కర్ మహర్ సంఘం ఆధ్వర్యంలో నెన్నెల తహసీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు గొమాస రాజం మాట్లాడుతూ ఎస్సీల్లో ఏబీసీడీలుగా వర్గీకరణ చేయకూడదని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పాటించాలని కోరారు. వర్గీకరణతో నేతకాని కులస్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. వర్గీకరణ చేస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టరాదని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దుర్గం మల్లేష్, దుర్గం చక్రవర్తి, గుమాస బక్కయ్య, పెరుగు శ్రీనివాస్, ఎల్లూరి రమేష్, సున్నం రాజు, కామెర ఇందూరు, దుర్గం నాగరాజు, జూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికి కృషి'



సమస్యలు తెలుసుకుంటున్న జెడ్పీటీసీ

తాండూర్: తాండూర్ మండల పరిధిలోని కిష్టంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు జడ్పీటీసీ మంగపతి సురేష్‌బాబు హామీనిచ్చారు. బుధవారం ఆయన కిష్టంపేట గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని 4 వార్డు ప్రజలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తాగునీటి బోర్‌వెల్ వద్ద మురుగు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థను, వీధిదీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన జెడ్పీటీసీ సమస్యలపై అధికారులతో చర్చించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు అమ్జద్‌హుస్సేన్, హనీఫ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

'ఫొటోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరించాలి'

బెల్లంపల్లి టౌన్: రాష్ట్రంలో ఫొటో గ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ప్రొఫెషనల్ ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంభాల రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం బెల్లంపల్లి ఆర్డీవో వీరన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఫొటో గ్రాఫర్లకు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేవని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో ఫొటో గ్రాఫర్ల కొరకు ఫొటో భవన్‌తో పాటు, ఐదు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం ఇవ్వాలని ఆయన కోరారు. అంతే కాకుండా ప్రతి మండల కేంద్రంలో ఫొటో భవన్‌లను నిర్మించి ఇవ్వాలని, ప్రతి ఫొటో గ్రాఫర్‌కు బ్యాంకు రుణం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 19వ తేదీన ప్రపంచ ఫొటో గ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. సమస్యలను ప్రభుత్వం పరిష్కర్చించేలా జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలను కలిసి విన్నవించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్ల సంఘం పట్టణ కార్యదర్శి రాజ్‌కుమార్, నాయకులు రాము, వినయ్‌కుమార్, సదానందం, మహేష్, నాగరాజు, శ్యాంకుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న ఫొటోగ్రాఫర్లు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

తాండూర్: తాండూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సుభద్ర కాలనీలో సీసీ రోడ్డు పనులను మంగళవారం జెడ్పీటీసీ మంగపతి సురేష్‌బాబు, ఎంపీపీ మాసాడి శ్రీదేవి, సర్పంచ్ పిట్ట పరమేశ్వరిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పిట్ట పరమేశ్వరి మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.2లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాన్నారు. త్వరలోనే తాండూర్ గ్రామ పంచాయతీ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ జాఫర్, నాయకులు రైస్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా వినేష్



వినేష్

బెల్లంపల్లి టౌన్: ఎన్‌యూఐ పట్టణ అధ్యక్షుడిగా బ్లెలంపల్లి పట్టణంలోని రడగంభాల బస్తీకి చెందిన వినేష్‌ను పట్టణ అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు మంగళవారం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎనగందుల వెంకటేష్ నియామకపు లేఖను అందజేశారు. కాగా తన నియామకానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్ రావు, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మల్లయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.




కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'గంగపుత్రులను ఎస్టీ జాబితాలో చేర్చాలి'

నస్పూర్ : గంగపుత్రులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ కేంద్ర మంత్రులు సాధ్వీ నిరంజన్ జ్యోతి, పెన్సిన్ కులాపికి తెలంగాణ గంగపుత్ర సంఘం మంచిర్యాల జిల్లా నాయకులు సోమవారం ఢిల్లీలో కలిసి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని విన్నవించారు. దేశంలోని 15 రాష్ట్రాల్లో గంగపుత్రులు ఎస్సీలుగా, నాలుగు రాష్ట్రాల్లో ఎస్టీలుగా కొనసాగుతున్నారని వివరించారు. గతంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆనాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి సెప్టెంబర్ లో మత్స్యకారులను ఎస్టీలుగా గుర్తించాలని తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక ఇచ్చారన్నారు. అప్పటి నుంచి అది పెండింగ్‌లోనే ఉండిపోయిందని, దేశంలోని మిగతా రాష్ట్రాల్లో దశల వారీగా జాబితాలను మార్చినప్పటికీ తమకు ఎస్సీలో కాని, ఎస్టీలో కాని ఎందులోనూ చోటు దొరకలేదని నాయకులు మంత్రులకు వివరించారు. ఈ పార్లమెంట్ సమావేశంలో తమను ఎస్టీ జాబితాలోకి చేర్చే విధంగా బిల్లు ప్రవేశపెట్టాలని మంత్రులను కోరారు. కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా గంగపుత్ర సంఘం అదికార ప్రతినిధి గుమ్మల శ్రీనివాస్, జిల్లా యువజన విభాగం అద్యక్షులు నాగరాజు, నాయకులు నర్సింగరావు, తోకల అవినాష్, అంజి, ఊటూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్‌జ్యోతికి వినతి పత్రం ఇస్తున్న గంగపుత్ర సంఘం నాయకులు

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ధర్నా



డీఈవో రవికాంత్‌రావుకు వినతి ప్రతం ఇస్తున్న ఎన్‌టీఎస్‌ఎఫ్ నాయకులు

మంచిర్యాల టౌన్: ప్రభుత్వం వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్(ఎన్‌టీఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని డీఈవో రవికాంత్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఉపాధ్యాయుల నియామకానికి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంద్వారా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల విషయంలో నియంత్రణ చట్టం అమలుకావడంలేదని, జీఓ నెం. 42 ఉన్నదా అనే అనుమానం కలుగుతోందన్నారు. అధికారులు స్పందించి అధిక ఫీజుల దోపిడీని అరికట్టడంతోపాటు సంబంధిత విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు ఎండి అజ్మత్‌ఖాన్, నాయకులు నవీన్, శశి, కార్తీక్, రాకేష్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

13న ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు

మంచిర్యాల టౌన్: ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ పోటీలను ఈ నెల 13న నస్పూర్ మండలం సిసిసిలోని మార్టిన్స్ గ్రామర్ హస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు హ్యాంబ్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్యాంసుంధర్‌రావు, కార్యదర్శి కనపర్తి రమేష్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అండర్ -19 బాల, బాలికల విభాగంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు వయస్సు ధృవీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, బోనఫైడ్ సర్టిఫికేట్, 10వ తరగతి మార్కుల జాబితాతోపాటు 2 ఫొటోలతో పీఈటీ శ్రీధర్‌కు రిపోర్టు చేయాలని కోరారు. వివరాలకు 9866395859 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ప్రారంభమైన ఐసెట్ చివరి విడత కౌన్సెలింగ్

బెల్లంపల్లి టౌన్ : బెల్లంపల్లి పట్టణం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టీఎస్ ఐసెట్ చివరి విడత కౌన్సెలింగ్ మంగళవారం ప్రారంభం అయింది. ఉదయం 9గంటలకు ప్రారంభమైన కౌన్సిలింగ్ 1వ ర్యాంకు నుంచి చివరి ర్యాంకు వరకు కౌన్సెలింగ్ కొనసాగింది. ఈ కౌన్సెలింగ్‌కు 48 మంది వి ద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి హాజర య్యారు. కాగా నేడు ఉదయం 9గంటలకు రెండో రోజు కౌన్సెలింగ్ కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపల్ బీ కరుణకుమార్ తెలిపారు.

బీజేపీలో యువకుల చేరిక

నెన్నెల: మండలంలోని నందులపల్లిలో 20 మంది యువకులు మంగళవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. జడ్పీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, బీజేపీ నియోజకవర్గ నాయకుడు ఏమాజి యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని మోదీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారని ఏమోజీ పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల బాధ్యులు శైలెందర్ సింగ్, జిల్లా కార్యదర్శి కోయిల్‌కార్ గోవర్ధన్, నాయకులు కోడె సత్యనారాయణ రెడ్డి, కామెర లక్ష్మణ్, దుర్గం వసంత్ పాల్గొన్నారు.

తాగునీటి అవసరాలను తీర్చేందుకే చేతి పంపుల ఏర్పాటు

● మున్సిపాలిటీ ప్రజల సంక్షేమమే లక్ష్యం ● ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు



విద్యుత్ రక్షిత నీటిపంపును ప్రారంభిస్తున్న విప్ నల్లాల ఓదెలు

మందమర్రి: తాగునీటి అవసరాలను తీర్చేందుకే చేతి పంపులను ఏర్పాటు చేయడంతో పాటు వాటికి విద్యుత్ మోటార్లను అమరుస్తున్నామని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు తెలిపారు. మంగళవారం 1వ వార్డు యాపల్ ఏరియాలో విద్యుత్ రక్షిత నీటి పథకాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. గత పాలకులు ఎప్పుడు కూడా మున్సిపాలిటి ప్రజలను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి కోట్ల నిధులతో వార్డుల సమగ్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇటీవలే మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసామన్నారు. వెంటనే మంత్రి మూడు కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఆ నిధులతో రోడ్లు, డ్రైనేజీలతోపాటు అవసరమైతే తాగునీటి సమస్య ఉన్నచోట చేతి పంపును ఏర్పాటు చేసి విద్యుత్ మోటార్లను అమర్చుతామన్నారు. ఎమ్మెల్యే నిధులతో మున్సిపాలిటీలో పెద్ద మొత్తంలో చేతి పంపులకు విద్యుత్ మోటార్లు అందజేశామని ఎవరూ కష్టపడకుండా సులువుగా నీరు పట్టుకునే విధంగా చర్యలు చేపట్టామన్నా రు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుం డ పని చేయడమే తమ ప్రధాన కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు ఎస్ ప్రభాకర్, చేకూరి సత్యనారాయణ రెడ్డి, ఎండీ అబ్బాస్, మీనం మల్లయ్య, వార్డు అధ్యక్షులు వేముల నర్సయ్య, అధ్యక్షురాలు అమృత రమాదేవి, మైనార్టీ నాయకులు ఎండీ ఖలీం, అఖిలేష్‌పాండే, ఎండీ కరీం, ఫాని, తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తి, ఉత్పాదకతలపై ఆర్జీ-2 జీఎం సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ: ఉత్పత్తి, ఉత్పాదకతలపై మంగళవారం ఆర్జీ-2 జీఎం విజయబాబు మైన్స్‌కమిటీ, సేఫ్టీ కమిటీ, పిట్‌కమిటీ నాయకులు అధికారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా జీఎం మాట్లాడారు. నెలవారీ లక్ష్యాలను అధిగమిస్తేనే వార్షిక లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. భూగర్భ గనులు లాభాల్లోకి వస్తేనే సంస్థ అభివృద్ధికి చెందరుతుందన్నారు. సమావేశంలో వీకేపీ గ్రూప్ ఏజంట్ నాగేశ్వరరావు, మేనేజర్ నర్సింహారావు, టీబీజీకేఎస్, హెచ్ఎంఎస్‌ల పిట్ సెక్రెటరీలు స్వామి, పెరుమయ్యలతోపాటు సేఫ్టీ, మైన్స్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

నల్లనేలకు ఇక ఎన్ని‘కళ’

● తేదీ ప్రకటనకు 14న సమావేశం ● సెప్టెంబర్ మొదటి వారంలో ఎన్నికలు ఉండే అవకాశం

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల): నల్లనేలకు ఎన్ని‘కళ’ వచ్చింది. సింగరేణిలో యూనియన్ గుర్తింపు ఎన్నికలకు కసరత్తు మొదలైంది. ఎన్నికల అధికారిగా డిప్యూటీ సీ ఎల్‌సీ శ్యాంసుందర్‌రావు వ్యవహరించనున్నారు. మొ త్తం ఆరు జిల్లాలలోని 12 ఏరియాల్లో ఈ ఎన్నికలు జ రగనున్నాయి. గుర్తింపు సంఘంతో పాటు సంప్రదింపు ల హోదా కలిగే సంఘాలను కార్మికులు ఎన్నుకోనున్నా రు. ప్రస్తుతం సింగరేణిలో గుర్తింపు సంఘంగా అధి కార టీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ కొనసాగుతోంది. సంప్రదింపుల హోదాలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్‌లు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏడాది కిందనే జరగాల్సిన యూనియన్ ఎన్నికలు ఇ ప్పుడు జరగనున్నాయి. 14న హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్యాం సుందర్ రావు యూనియన్ ఎన్నికల్లో పోటీకి అర్హత గ ల మొత్తం 17 కార్మిక సంఘాలను సమావేశానికి ఆ హ్వానిస్తూ మంగళవారం లేఖలు పంపారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్, బీఎంఎస్, సీఐటీయూ, టీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్, ఐఎఫ్‌టీయూ, ఏఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూసీ, ఐఎన్‌టీయూఐసీలోని మరో రెండు గ్రూపులకు ఇతర రీజనల్ యూనియన్‌లకు ఈ లేఖలు అందాయి. ఇంతకు ముందే జరిగిన సమావేశంలో పలు యూనియన్‌లు సభ్యత్వ రిటర్న్‌ను కూడా సమర్పించాయి. యూనియన్ ఎన్నికలు సెప్టెంబర్ మొదటి వారంలో జరిగే అవకాశం ఉంది. యూనియన్ ఎన్నికల తేదీతో పాటు పూర్తి షెడ్యూల్‌ను ప్రకటిస్తారు. ఎన్నికల్లో తాము పోటీ చేయడానికి సిద్ధమేనని, యూనియన్ ఎన్నికల తేదీ ఎప్పుడు ప్రకటించినా తాము సిద్ధంగా ఉన్నామని ఏఐటీయూసీ సింగరేణి విభాగం ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి బీ జనక్‌ప్రసాద్, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మంద నర్సింహరావు, తదితరులు పేర్కొన్నారు. 2012 జూలైలో ఎన్నికలు జరగగా ఏడాది ఆలస్యంగా ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నాయి. గుర్తింపు యూనియన్‌కు నాలుగు సంవత్సరాల పదవీకాలం ఉంటుంది.

● వారసత్వంపై నిర్ణయం లేకుండానే..

సింగరేణిలో గత 2016లో దసరా కానుకగా కార్మికులకు సీఎం కేసీఆర్ ప్రకటించిన వారసత్వ ఉద్యోగాల కల్పనకు సంబంధించిన సర్క్యులర్‌ను హైకోర్టు కొట్టివేసిన, సుప్రింకోర్టు యథాతథంగా అదే నిర్ణయాన్ని ప్రకటించిన నేపథ్యంలో జాతీయ కార్మిక సంఘాలు పది రోజుల పాటు జూన్‌లో సమ్మె నిర్వహించినప్పటికీ ఎలాంటి పలితం దక్కలేదు. ఇప్పటికి దానిపై మరోసారి జూలై 27న జాతీయ సంఘాలు సమ్మె నోటీసు ఇచ్చాయి. యాజమాన్యం, ప్రభుత్వం దీనిపై న్యాయకోవిధులతో చర్చలు జరుపుతున్నామని అంటున్నారు. అయితే విషయం తేలాల్సి ఉంది. విషయం తేలక ముందే ఎన్నికలకు వెళ్లడం వల్ల జాతీయ సంఘాలకు లాభం జరిగే అవకాశం ఉందని ఆ సంఘాలు భావిస్తున్నాయి. మరో వైపు టీబీజీకేఎస్‌కు ఇది కొంత ఇబ్బందికరంగా ఉండే అవకాశం ఉంది. ఆ ప్రభావం తమ మీద పడదని సీఎం ఖచ్చితంగా కార్మికులకు న్యాయం చేస్తారని టీబీజీకేఎస్ నాయకులు పేర్కొంటున్నారు.

‘పదవీ విరమణ రోజే కార్మికులకు బెనిఫిట్స్ చెల్లించాలి’


ఎస్సార్పీ-3 గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న బాజీసైదా

శ్రీరాంపూర్: సింగరేణి సంస్థలో పని చేసి పదవీ విరమణ పొందే కార్మికులకు పదవీ విరమణ చేసిన రోజునే అన్ని రకాల బెనిఫిట్స్ చెల్లించాలని ఏఐటీయూసీ కార్యదర్శి బాజీసైదా పేర్కొన్నారు. మంగళవారం ఆయన శ్రీరాంపూర్‌లోని ఎస్సార్పీ-3గనిని సందర్శించి కార్మికుల సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఉన్న కాలంలో సీఎంపీఎఫ్‌లో ఉన్న అవకతవకలను సరి చేయడానికి సీఎంపీఎఫ్ అధికారులను సింగరేణి ప్రాంతాలకు పిలిపించి కార్మికుల సీఎంపీఎఫ్ ఖాతాలో లోటుపాట్లను సరి చేశామని గుర్తు చేశారు. సీఎంపీఎఫ్ ఖాతాలను క్రమబద్ధీకరించేందుకు ప్రతి గనికి సంక్షేమాధికారిని, క్లర్క్‌ను పంపించి రికార్డులు సరి చేశామన్నారు. ఆతర్వాత కార్మికుడి పదవీ విరమణ రోజు అధికారులు, గుర్తింపు సంఘం నాయకుల చేతుల మీదుగా కార్మికుడికి రావాల్సిన బెనిఫిట్స్ అందజేసేవారమన్నారు. ప్రస్తుతం దిగిపోయే కార్మికుడికి సీఎంపీఎఫ్ చెక్కులు అందజేయడం లేదని తెలిపారు. సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పే యాజమాన్యం కనీసం డాక్యుమెంట్ల పేపర్లను కూడా కార్మికులకు సరఫరా చేయకపోవడం విచారకరమన్నారు. ఈ నెల 31న దిగిపోయే కార్మికులకు సంబందించిన సీఎంపీఎఫ్, బ్యాంక్ చెక్‌ను పదవీ విరమణ రోజే వేదికపై ఇవ్వకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేక శ్రీను, వీరమల్లు, లక్ష్మినారాయణ, పులి రాజయ్య, తీగల కొమురయ్య, ప్రశాంత్, లింగయ్య, నాగభూషణం, భాస్కర్‌రావు, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

‘అవినీతిపై ప్రశ్నించే నాయకులను అణచివేస్తారా.?’

యైటింక్లయిన్‌కాలనీ: సంస్థలో జరిగిన అవినీతి వ్యవహారాలపై ప్రశ్నించిన నాయకులను అణిచివేస్తారా అని జాతీయ సంఘాల నాయకులు సింగరేణి యాజమాన్యాన్ని ప్రశ్నించారు. మంగళవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాలను అణిచి వేసే ధోరణిని అవలంభించడం సరికాదని పేర్కొన్నారు. వీఆర్ఎస్ సాధనకు చేసిన సమ్మెలో క్రియాశీలకంగా పనిచేసిన ముగ్గురు హెచ్ఎంఎస్ నాయకులను కక్షపూరిత ంగా బదిలీ చేసిందన్నారు. ఓసీపీ-3 ప్రమాదంలో మరణించిన ఓవర్‌మెన్‌కు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేయడంతో పాటు ప్రధాని కార్యాలయానికి అధికారుల అవినీతిపై ఫిర్యాదు చేసినందుకు హెచ్ఎంఎస్ నాయకులపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నట్టు జాతీయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించడం చేతగాని టీబీజీకేఎస్ పరిష్కారం కోసం పోరాడుతున్న వారికి అడ్డుపడుతున్నదన్నారు. విలేకరుల సమావేశంలో జాతీయ


మాట్లాడుతున్న జాతీయ సంఘాల నాయకులు

సంఘాల నాయకులు ప్రకాష్, బుర్ర తిరు పతి, ఉల్లి మొగిలి, గోపాల్‌రెడ్డి, కొండ్ర సత్యనారాయణ, ప్రభాకర్, కేఎన్ రెడ్డి, మల్ల య్య, సోమయాజులు పాల్గొన్నారు.

సైటాఫీస్‌లో వసతులు కల్పించాలని వినతి


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: 8ఇంక్లయిన్ గని ఆవరణలోకి మార్చిన ఓసీపీ-3 సైటాఫీస్‌లో సౌకర్యాలు కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు మంగళవారం అసిస్టెంట్ మేనేజర్ రాముడుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించకుండానే కృషిభవన్‌ను తరలించినట్టు పేర్కొన్నారు. క్యాంటీన్, పార్కింగ్ స్థలాలు సరిపోవడంలేదని, తాగునీటి వసతి, లైటింగ్ లేదని తెలిపారు. మరుగుదొడ్లను నిర్మించడంతో పాటు షెల్టర్‌లలో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ప్రకాష్, రాజారత్నం, వెంకటేశ్వర్లు, భూమయ్య, రమేష్, రవీందర్, రాజయ్య, కొంరయ్య, నారాయణ, పండిట్‌బాబు, శంకర్ పాల్గొన్నారు.

కార్మికున్ని సస్పెండ్ చేయడం తగదు

గోదావరిఖని: ఆర్జీ-1 పరిధిలోని మేడిపల్లి ఓసీపీలో ఫైర్‌కోల్ మీద పడి నలుగురు కార్మికులు గాయపడితే అధికారుల తప్పిదం కప్పిపుచ్చుకునేందుకు ఫీడర్‌బ్రేకర్ వద్ద పని చేస్తున్న కార్మికున్ని బాధ్యున్ని చేస్తూ సస్పెండ్ చేయడం తగదని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై గట్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా సంబంధం లేదని కార్మికులపై చర్యలు తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు, సస్పెండ్ చేసిన కార్మికున్ని వెంటనే విదుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేకే ఓసీ ఫిట్ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు


వెంకటేశ్వర్లు

మందమర్రి రూరల్: మందమర్రిలోని కేకే ఓసీ ప్రాజెక్టు ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శిగా మట్టపర్తి వెంకటేశ్వర్లును నియమించారు. మంగళవారం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలెంద్ర సత్య నారాయణ ఆధ్వర్యంలో ఓసీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావే శానికి ముఖ్య అతిథిగా కేంద్ర కమిటీ సీనియర్ నాయకుడు చిప్ప నర్సయ్య హాజరయ్యారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను ఫిట్ కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు సలెంద్ర సత్యనారాయణకు, చిప్ప నర్సయ్యకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు రాజేషం, భీమరాజుల సుధర్శన్, ఆర్ వెంకన్న, సర్జన్, లక్ష్మణ్, మల్లేష్, రాజనర్సు పాల్గొన్నారు.

‘సీఎండీ విధానాలతో సంస్థకు నష్టం’

బెల్లంపల్లి టౌన్ : సింగరేణి సీఎండీ శ్రీధర్ విధానాలతో సంస్థకు తీరని నష్టం జరుగుతోందని భారతీయ మజ్దూర్‌సంగ్ (బీఎంఎస్), జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి రాజమల్లు ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణిలో లాభాల వాటా కోసం కోర్టుల్లో న్యాయపో రా టాలు చేస్తున్న ఆంధ్రా నాయకులకు మద్దతు ఇస్తూ తాడిచెర్ల బొగ్గు బ్లాకును ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు సీఎండీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలోని బెల్లం పల్లి రీజియన్‌లో బొగ్గు, ఇసుక కుంభకోణాలకు పాల్పడ్డ అధికా రులను కాపాడుతున్నారని ఆయన తెలిపారు. ఈ విధానాల ద్వారా సింగరేణి సంస్థకు సామాజికంగా, ఆర్థికంగా తీరని నష్టం వాటిల్లుతోందని, ఈ విధానాలను సీఎండీ మానుకోవాలని కోరారు.

సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కోర్సులు

● శిక్షణ కోసం దరఖాస్తుల స్వీకరణ

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2017-18 సంవత్సరానికి గానూ వృత్తి శిక్షణ కోర్సుల్లో శిక్షణ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డీజీఎం పర్సనల్ కిరణ్ తెలిపారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్(డీటీపీ), ఫాస్ట్‌ఫుడ్, క్యాటరింగ్, సారీరోలింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, మగ్గం, రెక్జిన్, లెదర్ బ్యాగుల మేకింగ్, మోటర్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఇందులో టైలరింగ్ కోర్సులు 4, బ్యూటిషియన్ కోర్సులు 2, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు 2, కంప్యూటర్(డీటీపీ)2, ఫాస్ట్‌ఫుడ్, క్యాటరింగ్ 2, సారీ రోలింగ్ 2, స్పోకెన్ ఇంగ్లీష్ 2, మగ్గం వర్క్స్ 1, రెగ్జిన్,లెదర్ బ్యాగ్ మేకింగ్ 2, మోటర్ డ్రైవింగ్ 2కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశం ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల యువతీయువకులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలి

శ్రీరాంపూర్: ఆర్కె-7గని మేనేజర్ జాఫర్ కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య తెలిపారు. శ్రీరాంపూర్‌లోని ఆర్కె-7గని నూతన మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ జాఫర్‌కు మంగళవారం ఏఐటీయూసీ నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.

ఈ సందర్భంగా ఏ ఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య మాట్లాడుతూ ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమం విషయంలో తమ యూనియన్ పూర్తిగా సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కొట్టె కిషన్‌రావు ఫిట్ కార్యదర్శి నెరువట్ల మల్లేష్, ఫిట్ ఉపాధ్యక్షుడు కోడి వెంకటేశం, మైనింగ్ ఇన్‌చార్జీ పారుపెల్లి రాజేందర్, ట్రేడ్స్‌మెన్ ఇన్‌చార్జీ తోట దేవెందర్, మైనింగ్ ఇన్‌చార్జీ రామారావు, ఫిట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రేగుల శంకర్, షిఫ్టు ఇన్‌చార్జీలు దేవరకొండ లింగయ్య, పెద్దన్న, ఎల్లయ్య, శంకర్, సత్తయ్య, బేర రవీందర్, ప్రతాప్, అన్వర్, నారాయణ, శాంతయ్య, వీరస్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆర్కె-7 మేనేజర్‌ను సన్మానిస్తున్న ఏఐటీయూసీ నాయకులు



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఫొటో, వీడియోగ్రాఫర్లు

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్‌కు ఫొటోగ్రాఫర్ల వినతి

మంచిర్యాల టౌన్: ఈ నెల 19 జరుగబోయే ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ మంచిర్యాల జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్లు మంగళవారం జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. 50 సంవత్సరాలుగా ఫొటోగ్రఫీ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నామని, ఫొటోగ్రఫి దినోత్సవాన్ని ప్రభుత్వ ఖర్చులతో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వపరంగా ఫొటోభవన్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర రాజధానిలో సమావేశాలు, శిక్షణ తరగతులు, ప్రదర్శనలు నిర్వహించుకోవడానికి కనీసం 5 ఎకరాల స్థలలో భవనాన్ని నిర్మించి ఇవ్వాలని కోరారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో కుంచాల రాజేష్, ముక్కెర శ్రీనివాస్, కుమారస్వామి, రాజు, నారాయణరావు, చక్రధర్, శ్రీనివాస్, రమేశ్, వెంకటేశ్ ఉన్నారు.

'నేటి ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి'

మంచిర్యాల టౌన్: బుధవారం నిర్వహించబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా నుంచి ఎఫ్‌సీఏ ఫంక్షన్‌హాలు వరకు గిరిజనుల సాంస్కృతిక కార్యక్రమాలు, కళాప్రదర్శనలతో ఉదయం 10 గంటలకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సుమారు మూడు వేల మంది కళాకారులు ఇందులో పాల్గొంటారన్నారు. అనంతరం ఎఫ్‌సీఏ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేయబోయే సమావేశంలో మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, నల్లాల ఓదెలుతో పాటు ఎమ్మెల్సీ పురాణం సతీష్ పాల్గొంటారని తెలిపారు.

సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశం

మందమర్రి రూరల్: మందమర్రిలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశం జరుగుతుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు భీమనాథుని సుదర్శనం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి కలవేణి శంకర్, సీపీఐ మాజీ శాసనసభాపక్ష నాయకులు గుండా మల్లేశ్ హాజరవుతారని పేర్కొన్నారు. పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు ఓసీపీ ప్రభావిత గ్రామాల్లో కోదండరాం పర్యటన

కాసిపేట: జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం నేడు కల్యాణిఖని మెగా ఓసీపీ ప్రభావిత గ్రామాల్లో పర్యటించనున్నట్లు జేఏసీ మండల కన్వీనర్ మురళి ఒక ప్రకటనలో తెలిపారు. ఓసీపీ వల్ల ప్రభావితమయ్యే గ్రామాల్లో చేపట్టనున్న కార్యాచరణపై చర్చించేందుకు దుబ్బగూడెం, హనుమాన్ ఆలయ సమీపంలో సమావేశం ఉంటుందన్నారు. ఓసీ ప్రబావిత ప్రాంతాల ప్రజలంతా అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అర్బన్ బ్యాంక్ ఎన్నికలకు నోటిఫికేషన్

మంచిర్యాల టౌన్: యూనివర్సల్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మంచిర్యాల పాలక మండలి ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినట్లు బ్యాంక్ ఎన్నికల అధికారి కె రవీందర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నామినేషన్లు స్వీకరించి, 10న పరిశీలించనున్నట్లు తెలిపారు. అలాగే 11న మధ్యాహ్నం రెండు గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటనతోపాటు గుర్తింపు చిహ్నాలను కేటాయించనున్నట్లు తెలిపారు. పోటీ అనివార్యమైతే ఈ నెల 18న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బ్యాంక్ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నెలకే 'తారు'మారు!

- పారుపల్లి- ఆల్గామ రోడ్డు దుస్థితి
- రూ.6.27 కోట్ల పనుల్లో నాణ్యత కరువు
- చిన్నవర్షానికే తేలుతున్న కంకర



పారుపల్లి- ఆల్గామ రోడ్డుపై తేలిన కంకర

కోటపల్లి: కోటపల్లి మండలం పారుపల్లి నుంచి ఆల్గామ వరకు 21.8 కిలో మీటర్ల రహదారి పునరుద్ధరణ పనుల్లో నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. 16 గ్రామాలను కలిపే ఈ రహదారి పునరుద్ధరణకు రెండున్నరేళ్ల క్రితం పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ. 6.27 కోట్ల నిధులు మంజూరయ్యాయి. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్, ఆది నుంచే అలసత్వం ప్రదర్శించాడు. 11 నెలల్లో పనులు పూర్తి చేయాల్సి ఉండగా, గడువులోగా 30 శాతం కూడా పూర్తికాకపోవడంతో సదరు గుత్తేదారుపై ప్రభుత్వం రూ.15 లక్షల జరిమానా విధించింది. ఆ తర్వాత కూడా నత్తనడకన సాగిన పనులు పూర్తికావడానికి రెండున్నరేళ్లు పట్టింది.

● పర్యవేక్షణ లోపం..

రహదారి పునరుద్ధరణ పనులపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. దీంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించాడు. జూన్ నెల చివరి వారంలో ఎట్టకేలకు పనులు పూర్తయ్యాయి. కానీ నెల తిరక్కముందే రోడ్డుపై కంకర తేలుతున్నది. పలుచోట్ల తారు కొట్టుకుపోగా, గుంతలు ఏర్పడ్డాయి. చిన్న వర్షాలకే ఈ పరిస్థితి ఉంది. ఇక భారీ వర్షాలు కురిస్తే ఎన్నిచోట్ల కొట్టుకుపోతుందో తెలియని పరిస్థితి! కాంట్రాక్టర్‌కు అధికార పార్టీ నేతల అండదండలు ఉండడం వల్లే అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

● ఎమ్మెల్యే మందలించినా..

గత జూలై 20న ఆల్గామలో విద్యుత్‌ఉప కేంద్రం శంకుస్థాపనకు ఎమ్మెల్యే నల్లాల ఓదెలు రాగా స్థానికులు రోడ్డు దుస్థితిని ఆయనకు ప్రత్యేక్షంగా చూపించారు. స్పందించిన ఓదెలు వెంటనే ఫోన్‌లో పంచాయతీరాజ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం పనులకు బిల్లులు చెల్లించవద్దనీ, బీటీ లేచి కంకర బయట పడ్డ చోట తిరిగి మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. కోట్లాది రూపాయలు ఖర్చుతో రోడ్లు నిర్మిస్తుంటే, పనుల్లో నాణ్యత లేకుంటే ఎలా అని నిలదీశారు. ఎమ్మెల్యే ఆదేశించి 15 రోజులు దాటినా నేటికీ కంకర తేలిన చోట మరమ్మతులు చేయించలేదు. ఇప్పటివరకు ఏ ఒక్క అధికారీ ఈ రహదారిని పరిశీలించకపోవడం వారి నిర్లక్ష్యాన్ని కళ్లగడుతున్నది. ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని దెబ్బతిన్న చోట రోడ్డుకు మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఉంది.

రియల్ వ్యాపారుల కోసం దిశను మారుస్తారా?



మంచిర్యాలలో ధర్నా చేస్తున్న పట్టణవాసులు

మంచిర్యాల టౌన్: మంచిర్యాల రోడ్డు విస్తరణ పనుల్లో అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారనీ, రియల్ వ్యాపారుల కోసం దిశను మార్చడంతో తమ భూములు కోల్పోవాల్సి వస్తున్నదని గోపాల్‌వాడకు చెందిన ప్రజలు ఆరోపించారు. మంగళవారం రోడ్డు సర్వేకు వచ్చిన అధికారులను అడ్డుకొని అక్కడికక్కడే ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ, పట్టణంలోని హైటెక్ సిటీ మీదుగా గోపాల్‌వాడ వైపు వచ్చే 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనుల్లో అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములను కాపాడేందుకు దిశను మార్చి తమ భూముల్లోంచి వెళ్లేటట్లు ప్రణాళికలు రూపొందించారని వాపోయారు. సర్వే నెంబర్ 249, 263, 276లోని తమ పట్టా భూముల్లోంచి రోడ్డు నిర్మించేందుకు కుట్రలు పన్నుతున్నారనీ, ఇందుకోసం సర్వే చేపట్టారని, దీనిని అడ్డుకుంటామన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి తమ భూములను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

● పలువురి అరెస్ట్..

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన విరమించాలని కోరినా ప్రజలు వెనక్కి తగ్గకపోవడంతో వారందరినీ అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఠాణా ఎదుట సైతం, తమ భూములను కాపాడటంద్వారా న్యాయం చేయాలని పెద్దపెట్టున నినదించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో చుంచు శ్రీనివాస్, గోపు లక్మయ్య, భూమయ్య, గణపతి, కుడిదిరె వెంకటయ్య, రాములు, చక్రపాణి, రాధ, ఇండ్ల అనూజ, నామాల లక్ష్మీరాజం, చుంచు రాము, లక్మన్, దొడ్డి పోశయ్య, పోశమ్మ, రమేష్, చంద్రయ్య, లక్మయ్య ఉన్నారు. వీరందరినీ సొంత పూచీకత్తుపై మంగళవారం సాయంత్రం విడుదల చేశారు.

భుక్తి కోసమే కానుకూరు భూపోరాటం

జైపూర్: కానుకూరు గ్రామస్థులు చేపట్టిన భూపోరాటం భుక్తికోసమేననీ, అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఉన్న భూములను వెలికితీసి అర్హులకుఅప్పగించాలని జేఏసీ చైర్మన్ ఆచార్య కోదండరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జైపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కానుకూరు గ్రామస్థులు 20 ఏళ్లుగా భూపోరాటం చేస్తున్నారని గుర్తుచేశారు. రక్షిత అటవీ ప్రాంతంలోని 1800ఎకరాల ప్రభుత్వ భూమిని వెలికితీయాలని గ్రామస్థులుచేస్తున్న పోరాటానికి జేఏసీ మద్దతు ఉంటుందన్నారు. ఇక్కడి మిగులు భూములకు సంబంధించిన రికార్డులను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లామని కోదండరాం చెప్పారు. భూగర్భ గనులకు తాము వ్యతిరేకం కాదనీ, ఓపెన్‌కాస్టు ప్రాజెక్టుల ద్వారా గ్రామాలను బొందలగడ్డగా మార్చవద్దన్నారు. పరిశ్రమలు స్థాపించడం మంచిదే అయినప్పటికీ స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. జైపూర్ పవర్‌ప్లాంటు పరిధిలో సుమారు 2600 ఎకరాల భూములు కోల్పోయిన రైతులు, ఇప్పుడు ఉద్యోగాలు లేక రోడ్డునపడ్డారనీ, స్థానికేతరులు మాత్రం ఇక్కడ ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పారు. విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గురిజాల రవీందర్‌రావు, రైతు జేఏసీ అధ్యక్షుడు రవి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్, తనకూ, తన కుటుంబసభ్యులకు మేలు జరిగితే రాష్ట్రానికంతటికీ మేలు జరిగినట్లుగా చిత్రిస్తున్నారని విమర్శించారు. సొంతానికి 80 ఎకరాల ఫాంహౌజ్ నిర్మించుకొని తెలంగాణలోని నిరుపేదలందరికీ భూములు పంచినట్లు భావిస్తున్నారనిదుయ్యబట్టారు. కానుకూరు భూ పోరాటానికి తమ మద్దతు ఉంటుందని రైతు జేఏసీ అధ్యక్షుడురవి పేర్కొన్నారు.

ఇందారంలో ఘన స్వాగతం..

మంగళవారం మండలానికి వచ్చిన జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాంకు స్థానిక నాయకులు ఓసీ వ్యతిరేక కమిటీ సభ్యులు ఇందారం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కోదండరాంతో కలిసి ఇందారం నుంచి రాజీవ్ రహదారి మీదుగా జైపూర్ బహిరంగ సభకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భూ పోరాట సమితి, రైతు జేఏసీ నాయకులు శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్ యాదవ్, అశోక్ యాదవ్, విద్యావంతుల వేదిక అధ్యక్షులు భాపన్న, పొడేటి సంజీవ్, ఓసీ వ్యతికే సమితి సభ్యులు, మహ్మద్‌ఫయాజ్, సంతోష్ యాదవ్, రేగుంట రాకేష్, తదితరులు ఉన్నారు.



ఆచార్య కోదండరాంకు స్వాగతం పలుకుతున్న స్థానికులు

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: **ఎ**
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : -------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: **డి**
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: థర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది థర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్‌స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్‌స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

- ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.
- ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I) అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: **బి**

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ---------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: **సి**

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ---------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: **డి**

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: **బి**

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఓఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఓఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చ్యురీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం అయిదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డుకాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31

2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773


3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు

4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773

5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు

6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే

7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861

9. ప్రస్తుత(21వ) లా కమిషన్ ఛైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు

10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830

11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్

12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్

13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860

